చెక్కులు అందజేస్తున్న లక్ష్మీనర్సింహారావు, బీఆర్‌ఎస్ నాయకులు

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

బీఆర్‌ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు

మంగపేట/ ఏటూరునాగారం, ఆగస్టు 14 : కార్యకర్తలకు కంటికి రెప్పలా కాపాడుకుంటామని బీఆర్‌ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు అన్నారు. మంగపేట, ఏటూరునాగారం మండలాల్లోని పలువురికి బుధవారం ఆయన సీఎం ఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. అలాగే గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యం లో ఏటూరునాగారంలో నెల రోజుల పాటు అందించే శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో కాకులమర్రి మాట్లాడారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ హయాంలో అన్ని వర్గాల పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు చెప్పారు. సేద్యానికి కాళేశ్వరం లాంటి మహా ప్రాజెక్టు నిర్మించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్ర భుత్వం చేస్తున్న అసత్య ప్రచారాలు తెలంగాణ ప్రజలు నమ్మరని తెలిపారు. పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ ప్రజలకోసమే పనిచేస్తామన్నారు. నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించుకునేందుకు సిద్ధంగానే ఉన్నామన్నారు. పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని, అధైర్యపడొద్దని భరోసా ఇచ్చా రు. ఇటీవల మృతి చెందిన బీఆర్‌ఎస్ రాజుపేట గ్రామ కమిటీ నాయకుడు వణకూరి ప్రవీణ్ కుమార్ కుటుంబాన్ని ఓదార్చారు. ఆర్‌ఎంపీ వైద్యుడు కరివర్ధన్ అనారోగ్యాం చెందగా పరామర్శించారు. గ్రంథాల సంస్థ జిల్లా మాజీ చైర్మన్ గోవిందనాయక్, బీఆర్‌ఎస్ మంగపేట మండల అధ్యక్షుడు కే లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ రమేశ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాజు యాదవ్, డైరెక్టర్ లక్ష్మణ్‌రావు, జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్‌రావు, కుర్బన్ ఆలీ, సీహెచ్ రాజేందర్, శ్యాంబాబు, మహిళా మండలాధ్యక్షురాలు లక్ష్మి, పార్వతి, గ్రామాల అధ్యక్షులు లింగయ్య, శ్రీనివాస్, రమణ, సుదర్శన్, సాంబశివరావు, రూప భద్రయ్య, మైనార్టీ మండలాధ్యక్షుడు అఫ్జల్, తిరుపతి, బుట్టో, అయూబ్, అన్వర్, రవీందర్, శ్రీను, రాయసాహెబ్, హుస్సేన్, శోభన్, కిషన్, సురేందర్, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి శ్రీహరి, రాము, శ్రీను, వంశీ, పార్టీ ఏటూరునాగారం మండలాధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్, నాయకులు తుమ్మ మల్లారెడ్డి, ఖాజాపాషా, దన్నపునేని కిరణ్, కుమ్మరి చంద్రబాబు, రఘు, ఖలీల్, గండపెల్లి నర్సయ్య, కోట నర్సింహులు, కాళ్ల రామకృష్ణ, రాంనర్సయ్య, లక్ష్మణ్, సమ్మిరెడ్డి, రమేశ్, ముస్తాఫా, కమ్మరి సతీశ్, మాజీ సర్పంచ్‌లు రామ్మూర్తి, కోటయ్య, కృష్ణ, రామయ్య, యాదగిరి, నాగరాజు, శేఖర్ ఆలయ కమిటీ చైర్మన్ ప్రభాకర్, ఎస్సై తాజుద్దీన్ పాల్గొన్నారు.

కృష్ణకాలనీ : అంబేద్కర్ స్టేడియంను ముస్తాబు చేస్తున్న సిబ్బంది

ములుగురూరల్ : ముస్తాబైన తంగేడు మైదనం

స్వాతంత్ర్య వేడుకలకు అంతా సిద్ధం

భూపాలపల్లిలో అంబేద్కర్ స్టేడియం, ములుగులో తంగేడు మైదానం ముస్తాబు

ములుగు రూరల్ /కృష్ణకాలనీ, ఆగస్టు 14 : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జిల్లాలోని అంబేద్కర్ స్టేడియం ముస్తాబైంది. బుధవారం ఆర్డీవో మంగీలాల్, తహసీల్దార్ శ్రీనివాస్ పర్యవేక్షణలో ఆయా శాఖల అధికారుల ఆధ్వర్యంలో స్టేడియాన్ని సిబ్బంది ముస్తాబు చేశారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు. వీవీఐపీలు, వీఐపీలు, మీడియా ప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు కూర్చోవడానికి వేర్వేగా ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేశారు. కాగా, ఏర్పాట్లను డీఎస్పీ సంపత్‌రావు పరిశీలించారు. భద్రత పరంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకున్నట్లు ఆయన చెప్పారు. ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో చేసిన ఏర్పాట్లను ఎస్పీ డాక్టర్ శబరీష్ పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఓఎస్డీ మహేశ్ బాబాసాహెబ్ గీతే, డీఎస్పీ రవీందర్, సీఐ శంకర్, ఎస్సై వెంకటేశ్వర్‌రావు, సిబ్బంది ఉన్నారు.

ఉత్తమ ఉద్యోగులుగా 190మంది ఎంపిక

మంత్రి చేతుల మీదుగా నేడు ప్రశంసా పత్రాలు

ములుగు, ఆగస్టు 14 (నమస్తే తెలంగాణ) : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లాలో 190 మంది ఉద్యోగులుగా ఎంపిక చేస్తూ కలెక్టర్ టీఎస్ దివాకర బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. 40 శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు విధుల్లో వారు అందించిన ఉత్తమ సేవలను గుర్తించి ఈ అవార్డులను అందజేయనున్నారు. నేడు తంగేడు మైదానంలో నిర్వహించే వేడుకల్లో మంత్రి సీతక్క వారికి ప్రశంసా పత్రాలు అందజేయనున్నారు.

గవర్నర్‌ను కలిసిన రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్

గవర్నర్‌కు ప్రసాదం అందజేస్తున్న శ్రీనివాస్

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 14 : గవర్నర్, రెడ్‌క్రాస్ రాష్ట్ర అధ్యక్షుడు జిష్ణుదేవ్ వర్మను బుధవారం రాజభవన్‌లో జిల్లా చైర్మన్ శ్రీనివాస్, రాష్ట్ర పాలకవర్గ సభ్యుడు ఈవీ శ్రీనివాస్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్ప గుచ్ఛం అందజేసి కాళేశ్వర దేవస్థాన ప్రతిమ, కండువా ప్రసాదం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. భూపాలపల్లి రెడ్ క్రాస్ సేవలను వారు గవర్నర్‌కు వివరించారు. గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకటేశం, అజయ్ మిశ్రా ఉన్నారు.

సింగరేణి ఉత్తమ ఉద్యోగులు వీరే..

భూపాలపల్లి రూరల్/ గణపురం, ఆగస్టు 14 : భూపాలపల్లి సింగరేణి ఏరియాలోని వివిధ గనుల్లో పనిచేస్తూ ఉత్తమ సేవలందించిన కార్మికులను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేసినట్లు ఏరియా అధికార ప్రతినిధి కే మారుతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేటీకే–1 ఇంక్లైన్ ఫోర్‌మెన్ నన్నెబోయిన సురేశ్, ట్రామర్ హాజమ్ రాందాస్, కేటీకే–5 ఇంక్లైన్ ఎలక్ట్రిషియన్ రావుల సదానందం, సపోర్ట్‌మెన్ గాండ్ల భీమేశ్, కేటీకే–6 ఇంక్లైన్ లైన్‌మెన్‌బీ శ్రీనివాస్, కోల్ కట్టర్ బొడ్డు అశోక్, కేటీకే–8 ఇంక్లైన్ పంప్ ఆపరేటర్ పల్లెసేన స్వామి, కోల్ కట్టర్ దర్వాజ రాజయ్య, కేటీకే ఓసీ–3 గని పిట్టర్ ముప్పిడోజు రవికుమార్, పంప్ ఆపరేటర్ భూక్యా కోటేశ్వర్ రావు, కేటీకే ఓసీ–2 ఈపీ ఆపరేటర్ మెరుగు రమేశ్, ఈపీ ఆపరేటర్ మల్లారెడ్డి, జనరల్ మజ్దూర్ టీ వీరన్నను ఎంపిక చేసినట్లు చెప్పారు. వీరిని సీఎండీ బలరాం కొత్తగూడెంలో సన్మానించనున్నట్లు తెలిపారు. అలాగే బెస్ట్ స్టూడెంట్‌గా మోరె శ్రీజ, కంపెనీ స్థాయి స్కూల్ గేమ్స్‌లో పాల్గొని బంగారు పతకం సాధించిన ప్రిన్సిపాల్‌ను ఎంపిక చేశారు.

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయాలి : కలెక్టర్

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 14 : జిల్లాలోని అన్ని పాఠశాలలు, వసతి గృహాల్లోని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. పరీక్షలు నిర్వహించి వ్యాధులు సోకిన విద్యార్థుల వివరాల నివేదికలు అందజేయాలన్నారు. ప్రైవేట్, ప్రభుత్వ దవాఖానల్లో వైద్య సేవలను తనిఖీ చేయాలని, వైద్య పరీక్షల ధరల పట్టిక ఫ్లెక్సీల ఏర్పాటుకు సర్క్యులర్ జారీ చేయాలని వైద్యాధికారిని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం చేస్తే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కుక్కల వృద్ధి నియంత్రణకు కు.ని శస్త్ర చికిత్స కేంద్రాన్ని వినియోగంలోకి తేవాలని, ఏర్పాటులో ఎందుకు జాప్యమవుతున్నదని మున్సిపల్ కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోనో కార్పస్ మొక్కలు తొలగిస్తుండగా వాటి స్థానంలో పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే మొక్కలు నాటాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో అటవీ శాఖ అధికారి సునీత, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీపీవో నారాయణరావు, డీఎంహెచ్‌వో మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్‌రావు, బీసీ సంక్షేమ అధికారి శైలజ, ఎస్సీ అభివృద్ధి అధికారి సునీత, డీఆర్డీవో నరేశ్, జడ్పీ సీఈవో విజయలక్ష్మి పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్: మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల షెడ్యూల్..

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల షెడ్యూల్‌ను కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో తెలంగాణ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ పొదెం వీరయ్య బుధవారం సాయంత్రం చెల్పూర్ కేటీపీపీలోని గోదావరి అతిథి గృహానికి చేరుకొని రాత్రి బస చేస్తారని తెలిపారు. గురువారం ఉదయం 9.05 గంటలకు ఆయన అంబేద్కర్ స్టేడియానికి బయలు దేరుతారన్నారు. 9.15 గంటలకు ఎస్పీ కిరణ్ ఖరే, 9.20 గంటలకు కలెక్టర్ రాహుల్ శర్మ అంబేద్కర్ స్టేడియానికి చేరుకోనున్నట్లు పేర్కొన్నారు. 9.25 గంటలకు ముఖ్య అతిథికి సన్మానం, గౌరవవందనం ఉంటుందని చెప్పారు. 9.30 గంటలకు ముఖ్య అతిథి జాతీయ జెండాను ఆవిష్కరిస్తారని, అనంతరం ప్రముఖుల ప్రసంగం, సాంస్కృతిక కార్యక్రమాలు, స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానాలు, ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు అందజేయనునట్లు తెలిపారు. 11.50 గంటలకు ముగింపు కార్యక్రమం ఉంటుందని కలెక్టర్ వెల్లడించారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి..

భూపాలపల్లి రూరల్ : రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ రాహుల్‌శర్మ వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం వంద పడకల దవాఖానను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్యాజువాలిటీ, బ్లడ్ బ్యాంక్, ప్రసూతి వార్డు, లేబర్ రూమ్, ప్లేట్ లెట్ మిషన్, ఐసీయూ, జనరల్ వార్డులను పరిశీలించారు. అనంతరం వైద్యం కోసం వచ్చిన వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. వైద్యులు అందుబాటులో ఉంటూ రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, పాము కాటుకు కావాల్సిన వాక్సిన్లు అందుబాటులో ఉంచుకోవాలని వైద్యులకు సూచించారు. ఆయన వెంట సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

జిల్లాలో ఎరువుల గోదాంల ఏర్పాటుకు కృషి : ఎమ్మెల్యే గండ్ర

టీజీవో భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీఎస్‌ఆర్, పక్కన కలెక్టర్ రాహుల్ శర్మ

రేగొండ/ కృష్ణకాలనీ/ భూపాలపల్లి రూరల్ ఆగస్టు 14 : జిల్లాలో ఎరువుల నిల్వ గోదాముల నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం ఆయన రేగొండ మండలం కోటంచ ఆలయంలో పూజలు చేశారు. మండల కేంద్రంలో జిల్లా వ్యవసాయ సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు సిరికొండ తిరుపతిరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని ప్రారంభించి రైతులకు సభ్యత్వం, ఇన్సూరెన్స్ కార్డులు అందజేశారు. పొనగల్లు ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి గ్రామం వరకు రూ .1.50 లక్షలతో చేపట్టిన బీటీ రోడ్డు పనులు, భూపాలపల్లి మండలం నేరేడుపల్లి నుంచి చిట్యాల మండలం నైన్‌పాక వరకు సీఎస్‌ఆర్ నిధుల నుంచి రూ.3.20 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, జిల్లా కేంద్రంలో నిర్మించిన తెలంగాణ గెజిటెట్ అధికారుల కమ్యూనిటీ భవనాన్ని కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి ఎమ్మెల్యే జీఎస్‌ఆర్ ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ వారం రోజుల్లో యూరియా సొసైటీలతో పాటు ఎరువుల దుకాణాల్లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. గణపురం మండలం మైలారం గుట్టలపై పరిశ్రమలు నెలకొల్పుతున్నామని, ఆసక్తిగల వారు ఏసీ గోదాములు, గిడ్డంగులు నిర్మించుకోవాలన్నారు. జిల్లా కేంద్రంలో జడ్పీ కార్యాలయం, విరమణ ఉద్యోగులకు కమ్యూనిటీ భవనం, ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. కొడవటంచ ఆర్చి నుంచి చల్లగరిగె వరకు రహదారి నిర్మాణానికి రూ. 90 కోట్లు, కొడవటంచ ఆలయ అభివృద్ధికి రూ.12.15 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు జిల్లా అధ్యక్షుడు శామ్యూల్, మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్ధు, వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి, స్టేట్ సెంట్రల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ జగన్మోహన్‌రావు, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, 10వ వార్డు కౌన్సిలర్ సమ్మయ్య, టీజీవో మాజీ కార్యదర్శి ఆంజనేయులు, కార్యదర్శి సంజీవరావు, వరంగల్ టీజీవో అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, హనుమకొండ జనరల్ సెక్రటరీ ప్రవీణ్‌కుమార్, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి మహ్మద్ రఫీ, టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు రవి, టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి షఫీ మహ్మద్, టీఎన్‌జీవో కార్యదర్శి దశరథం, నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్, రేగొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కిష్టయ్య, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్‌రావు, డీఏవో విజయ్‌భాస్కర్, డీఈ రవికుమార్, తహసీల్దార్ శ్వేత, ఎంపీవో రాంప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సయ్య, నాయకులు నాయినేని సంపత్‌రావు, మోడెం ఉమేశ్‌గౌడ్, పున్నం రవి, మ్యాకల భిక్షపతి, మైస భిక్షపతి, ఏనుగు రవీందర్, మటిక సంతోష్, శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఉపకరణాల పంపిణీని సద్వినియోగం చేసుకోవాలి

ములుగురూరల్, ఆగస్టు14 : అలీమ్‌కో సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే ఉపకరణాల పంపిణీని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ దివాకర అన్నారు. బుధవారం తన చాంబర్‌లో దివ్యాంగుల మానిటరీ కోఆర్డినేషన్ కమిటీతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ నెల 21న ములుగు, 22న పస్రా, 23న ఏటూరునాగారంలో క్యాంపులను నిర్వహించి దివ్యాంగులకు ఉపకరణాలే అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ హాల్ మంజూరు చేయడంతో పాటు అర్హులకు అంత్యోదయ కార్డులను అందజేస్తామని హామీ ఇచ్చారు. అడిషనల్ కలెక్టర్ శ్రీజ, డీఆర్డీవో సంపత్‌రావు, డీడబ్ల్యూవో స్వర్ణలత లెనినా తదితరులు పాల్గొన్నారు.

ధర్మతేజను సన్మానిస్తున్న కలెక్టర్ దివాకర

తైక్వాండో క్రీడాకారుడికి సన్మానం

జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో పాల్గొని స్వర్ణ పతకం సాధించిన జిల్లాకు చెందిన టింగ ధర్మతేజను కలెక్టర్ టీఎస్ దివాకర బుధవారం తన కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రవి అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొనేందుకు ఆర్థిక సాయం కోరగా, సాయం చేస్తామని హామీ ఇచ్చారన్నారు.

సాక్షులను బెదిరించిన కేసులో ఒకరి అరెస్టు

వెంకటాపూర్, ఆగస్టు 14 : మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన మొగుళ్ల భద్రయ్యపై గతంలో జరిగిన హత్యాయత్నం కేసులో ఉన్న సాక్షులను బెదిరించిన బొచ్చు సమ్మయ్యను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై జక్కుల సతీశ్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ చట్టపరమైన కేసుల్లో భాగస్వామ్యమైన సాక్షులను బెదిరించినా, ప్రలోభాలకు గురిచేసినా చట్టరీత్యా చర్యలుంటాయన్నారు.

భార్య కాపురానికి రావడం లేదని.. యువకుడి ఆత్మహత్య

రాము(ఫైల్)

గోవిందరావుపేట, ఆగస్టు 14 : భార్య కాపురానికి రావడం లేదని ఓ యువకుడు మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్న ఘటన పస్రా గ్రామంలో బుధవారం జరిగింది. ఎస్సై కమలాకర్ తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని పస్రా గ్రామానికి చెందిన బండ రాము (28)కు అదే గ్రామానికి చెందిన మహేశ్వరితో ఐదేళ్ల క్రితం వివాహమైంది. కాగా, భార్యాభర్తల మధ్య తరుచూ గొడవలు జరిగేవి, ఈ క్రమంలో ఆమె తమకు పుట్టిన ఏడాది చిన్నారిని తీసుకొని రెండేళ్ల క్రితం పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో ఆయన మద్యానికి బానిసై.. మంగళవారం రాత్రి తాగిన మత్తులో ఇంటికి రాగా, తల్లి సారమ్మ మందలించింది. దీంతో మనస్థాపం చెందిన రాము బుధవారం ఉదయం ఇంటి ఆవరణలోని విద్యుత్ వైర్‌ను పట్టుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ములుగు ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-318996

CHANGE OF NAME
★ I, JEREEPOTHULA SATHISH (Old Name) S/o J. MALLESH H.No. 2-7-873, Alipura, Subedari, Hanamkonda Town & Dist.-506001, T.S, Have changed my name as JERIPOTHULA SATHISH (New Name) S/o JERIPOTHULA MALLESH for all purposes.
NTW-000

WANTED
★Urgent Wanted Helpers for Paragon Footwear Shop in Kasibugga, Warangal. Salary: 12,000/-. Contact: 9292000003.
NT-03549

CHANGE OF NAME
I, NALLA SOMAIAH S/o NALLA RAMAIAH (Old Name) Shall henceforth be known as NALLA SOMIREDDY S/o NALLA RAMAIAH (New Name) and R/o H.No. 1-8, Raghavapuram Vill, Palakurthy Mdl, Jangaon Dist. T.S. India Solemnly Declare

CHANGE OF NAME
I, NALLA NARESH S/o NALLA NAGAIAH (Old Name) Shall henceforth be known as NALLA NARESH REDDY S/o NALLA NAGIREDDY (New Name) and R/o H.No. 1-8, Raghavapuram Vill, Palakurthy Mdl, Jangaon Dist. T.S. India Solemnly Declare

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్టు

ములుగురూరల్, ఆగస్టు 14 : గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను బుధవారం అరెస్టు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. భద్రాచలం నుంచి ములుగుకు గంజాయి సరఫరా చేస్తున్నారనే సమాచారంతో బస్టాండ్ ఆవరణలో తనిఖీలు చేశారు. ఈ క్రమంలో ఇద్దరు వ్యక్తులు గోనె సంచితో అనుమానస్పదంగా వస్తున్నట్లు గమనించి వారిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా ఎనిమిది కిలో ఎండు గంజాయి ఉన్నట్లు గుర్తించామన్నారు. నిందితులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జిల్లా బురకానకోట గ్రామానికి చెందిన రామకృష్ణతో పాటు ప్రకాశం జిల్లా చింతలపాడుకు చెందిన భూదాల మురళి అన్నారు. గంజాయి విలువ సుమారు రూ.1,92,250 ఉంటుందని ఎస్సై పేర్కొన్నారు. నిందితులపై ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

గంజాయి సేవిస్తున్న ముగ్గురు ..

మహాముత్తారం, ఆగస్టు 14: గంజాయి తాగుతున్న ముగ్గురు యువకులను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. సీఐ నాగార్జునరావు కథనం ప్రకారం.. మండలంలోని మాదారం–జీలపల్లి గ్రామాల మధ్య అటవీ ప్రాంతంలో కొంతమంది యువకులు తరచూ గంజాయి సేవిస్తున్నారనే సమాచారంతో ముగ్గురు వ్యక్తులను ఎస్సై మహేందర్‌కుమార్ అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద 435 గ్రాముల ఎండు గంజాయిని గుర్తించి సీజ్ చేశారు. జీలపల్లి గ్రామానికి చెందిన రాంబాబు, కొర్లకుంట గ్రామానికి చెందిన లావుడ్యా తి రుపతి, వాంకుడోత్ వంశీపై కేసునమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు.

వేధింపుల కేసులో యువకుడు..

యువతిని వేధించిన కేసులో ఓ యువకుడిని అరెస్టు చేసినట్లు సీఐ నాగార్జునరావు బుధవారం తెలిపారు. మంథని మండలం ఓడెల గ్రామానికి చెందిన రజనీకాంత్ తనను ప్రేమ పేరుతో వేదిస్తున్నాడని మండలంలోని ఓ బాలిక ఫిర్యాదు చేయగా నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు.

మూడు మోటర్లతో దేవాదుల పంపింగ్

కన్నాయిగూడెం, ఆగస్టు 14 : మండలంలోని దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టులోని ఫేస్–3లో ఉన్న 2, 5, 6 మోటర్లతో గోదావరి నీటి పంపింగ్ జరుగుతోంది. బుధవారం ఉదయం రెండు మోటర్లు ఆన్‌లో ఉండగా ఒక మోటర్ బంద్ చేశారు. ఉదయం 10 తర్వాత ఒక మోటర్, మరికొద్దిసేపటికి మరొకటి ఆన్ చేసి మూడు మోటర్ల ద్వారా రోజుకు 875 క్యూసెక్కుల నీటిని భీంఘనపురం రిజార్వాయర్‌కు తరలిస్తున్నట్లు డీఈ శరత్, ఏఈఈ సాయిరాం తెలిపారు.

వాజేడు పాఠశాల స్లాబ్‌లకు మరమ్మతులు

'నమస్తే' కథనానికి స్పందన

వాజేడు, ఆగస్టు 14 : మండలకేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాల భవనాలకు అమ్మ అదర్శ కమిటీ మరమ్మతులు చేపట్టింది. ఇటీవల 'నమస్తే తెలంగాణ'లో నాసిరకంగా పాఠశాల మరమ్మతు పనులు' కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే.. దీనికి స్పందించిన అధికారులు పాఠశాలను సందర్శించి సమస్యను అడిగి తెలుసుకున్నారు. బుధవారం నుంచి స్లాబ్‌లెవల్‌లో మరమ్మతులు చేపట్టారు.

మరమ్మతులు చేస్తున్న కూలీలు

రెండేళ్ల బాలుడికి డెంగీ జ్వరం

ప్రైవేట్ దవాఖానలో చికిత్స

రేగొండ, ఆగస్టు 14 : మండలకేంద్రానికి చెందిన రెండేళ్ల బాలుడు డెంగీ జ్వరంతో బాధపడుతూ భూపాలపల్లిలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నారు. ఏనుగు మహేందర్‌రెడ్డి కొడుకు చింటుకు నాలుగు రోజుల క్రితం తీవ్ర జ్వరం వచ్చింది. రెండు రోజుల క్రితం దవాఖానకు తీసుకెళ్లగా వైద్యులు పరీక్షలు నిర్వహించి డెంగీ సోకినట్లు నిర్ధారించారు. ప్రస్తుతం బాబు చికిత్స పొందుతున్నాడు. విష జ్వరాలు విజృంభిస్తున్నా వైద్య సిబ్బంది గ్రామాల వైపు కన్నెత్తి చూడ డంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు.

ఉద్యోగాలిస్తామని భూములు కౌలుకు తీసుకొని మోసం

మంగపేట, జూన్ 14 : మండలంలోని కమలాపురం బిల్ట్ కర్మాగారంలో గతంలో పర్మినెంట్ ఉద్యాగాలు కల్పిస్తామని ఆశ చూపి తమ భూములు కౌలు పేరుతో తీసుకొని వాటిని కబ్జా చేశారని టీఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు రాజు మాదిగ ఆరోపించారు. ఈ మేరకు ఆయన స్థానిక దళితులతో కలిసి ఏర్పాటు చేసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో ఫ్యాక్టరీ వర్గాలతో జరిగిన భూముల కౌలు ఒప్పంద ప్రక్రియను వివరించారు. ఉద్యోగాల పేరుతో ఆశ పెట్టి మాయ మాటలు చెప్పి తమ భూములు కబ్జా చేశారని దళితులు ఆవేదన వ్యక్త పరిచారు. తమకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. బాధిత దళితులు వంకాయల తిరుపతి, గాజర్ల శ్రీను, యాసం చంద్రయ్య, వంకాయల వెంకటేశ్, యాసం రామకృష్ణ, గాజర్ల రాము, గాజర్ల రమేశ్, నాగరాజు, భాస్కర్, రాకేశ్ పాల్గొన్నారు.

యువత క్రీడల్లో ముందుండాలి

తాడ్వాయి, ఆగస్టు 14 : గ్రామాల్లోని యువత క్రీడల్లో ముందుండాలని ఓఎస్డీ మహేశ్ బాబా సాహెబ్ గీతే సూచించారు. బుధవారం మండలకేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి వాలీబాల్ పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. యువత మాదకద్రవ్యాల భారీన పడొద్దన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్, ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది వెంకన్న, రమేశ్, సాంబయ్య, నరేశ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

80 లీటర్ల గ్లైపోసెట్ గడ్డి మందు స్వాధీనం

కాటారం, ఆగస్టు 14: మహారాష్ట్రలోని సిరొంచ నుంచి కాటారం సబ్ డివిజన్‌కు అక్రమంగా తెచ్చిన నిషేధిత 80 లీటర్ల గ్లైపోసెట్ గడ్డి మందును బుధవారం పట్టుకున్నట్లు ఎస్సై అభినవ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మండలకేంద్రం శివారు జాతీయ రహదారిపై బొప్పారం క్రాస్ రోడ్డు వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తున్నారు. పలు రకాల వస్తువులు ఉన్న వాహనాన్ని తనిఖీ చేయగా మహాముత్తారం మండలకేంద్రానికి చెందిన ఓ వ్యక్తి ఎలాంటి బిల్లులు లేని 80 లీటర్ డబ్బాల గ్లైపోసెట్ గడ్డిమందుతో ఉన్నాడు. అతడిని అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా మహారాష్ట్రలోని సిరొంచ నుంచి గడ్డి మందు తెచ్చి గ్రామాల్లో విక్రయిస్తున్నట్లు వెల్లడించాడు. ఈ విషయాన్ని ఏవో రామకృష్ణకు పోలీసులు సమాచారం ఇవ్వగా ఆయన అక్కడికి వచ్చి అనుమతులు, బిల్లులు లేకుండా అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గడ్డిమందును స్వాధీనం చేసుకుని నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

80 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

చిట్యాల ఆగస్టు 14 : మండలంలోని చల్లగరిగె గ్రామంలో 80 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఓఎస్డీ ప్రభాకర్‌రావు తెలిపారు. ఆయన కథనం ప్రకారం గ్రామంలో పీడీఎస్ బియ్యాన్ని డీసీఎం వ్యాన్‌లో లోడ్ చేస్తున్నారనే సమాచారం మేరకు సిబ్బందితో కలిసి బుధవారం ఉదయం అక్కడికి వెళ్లగా డీసీఎంలో బియ్యం లోడ్ చేస్తున్నట్లు గుర్తించామన్నారు. బియ్యంతో పాటు డీసీఎంను సీజ్ చేసినట్లు తెలిపారు. జూకల్ గ్రామానికి చెందిన కొడారి రవి, కొమ్ము రవిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు.

హై టెన్షన్ విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న లారీ

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 14 : భూపాపల్లి మండలం కుందూరుపల్లి సమీపంలో మంగళవారం రాత్రి జాతీయ రహదారి పక్కన ఉన్న హై టెన్షన్ విద్యుత్ స్తంభాన్ని లారీ ఢీకొంది. స్థానికుల కథనం ప్రకారం.. రెండు లారీలు ఒక దాని వెనుక ఒకటి పోతున్న క్రమంలో అకస్మాత్తుగా వెనుక వస్తున్న లారీ ముందున్న లా రీని ఢీకొట్టడంతో హై టెన్షన్ విద్యుత్ స్తంభాన్ని తాకింది. రెండు లా రీలు దెబ్బతినగా, విద్యుత్ స్తంభం ధ్వంసమైంది. ఎవరికి ప్రమాదం జరుగలేదు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు.



విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న లారీ

మధ్యాహ్న భోజనంలో గుడ్డు ఇవ్వలేం..

మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కారదర్శి రవీందర్

వెంకటాపూర్, ఆగస్టు 14 : పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో కోడి గుడ్డు ఇవ్వడం సాధ్యం కాదని తెలంగాణ భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కారదర్శి రవీందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వంట కార్మికులకు ప్రభుత్వం ఇస్తున్న మెనూ చార్జీలకు, మార్కెట్లో పెరిగిన ధరలకు చాచా వ్యత్యాసం ఉన్నందున సరుకులు, కోడి గుడ్లు కొనాలంటే నష్టాలు వస్తున్నాయన్నారు. గుడ్డుకు ప్రభుత్వం రూ.5 ఇస్తున్నదని, మార్కెట్లో రూ.7 ఉందన్నారు. సరుకుల ధరలు కూడా విపరీతంగా పెరిగినందున ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. లేకుంటే ప్రతి విద్యార్థికి తరగతితో సంబంధం లేకుండా రూ.25 చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నర్సయ్య, తోట సంపత్, సభ్యులు జనగాం శోభ, పోశమ్మ, లక్ష్మి, ప్రమీళ, రమ, రాజేశ్వరి, సరిత పాల్గొన్నారు.

చాక్‌పీస్‌పై జాతీయ జెండాలు

కాటారం మండలంలోని గిరిజన గురుకులం బాలుర కళాశాలకు చెందిన చిత్రకళా ఉపాధ్యాయుడు ఆడెపు రజనీకాంత్ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని చాక్‌పీస్‌పై జాతీయ జెండాలను 3 గంటల పాటు శ్రమించి తయారు చేశాడు. - కాటారం